జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
ఆదివారం, జనవరి 18, 2026 పేజీలు: 7







## ఆశా కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత

- రూ.20 లక్షల ముడా నిధులతో విశ్రాంతి షెడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



7లో

### విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

# సాధ్యం

- ప్రభుత్వ పాఠశాలలో చదివి సీఎం అయ్యాను.
- తెలంగాణ విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ లు కావాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- త్రిబుల్ ఐకి భూమి పూజ,విద్యార్థులతో ముఖాముఖి



**జడ్చర్ల, జనవరి 17, ప్రజా జ్యోతి**

విద్యతోనే మార్పు సాధ్యం అని, విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉందని, తెలంగాణ విద్యార్థులు ఐ ఏ ఎస్ లు, ఐ పి ఎస్ లు కావాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. అనాడు ఉమ్మడి జిల్లా నుంచి బూర్గుల రామకృష్ణ తొలి ముఖ్యమంత్రి అయ్యారని, మళ్ళీ 75 సంవత్సరాల తర్వాత మన జిల్లా కు సీఎం గా అవకాశం వచ్చిందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం చిట్టె బోయిన పల్లి వద్ద గల సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల పాఠశాల ఆవరణలో శనివారం సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ

-మిగతా 2లో..

### పేదరికం, నిరక్షరాస్యతే

# నా శత్రువు

**విద్య, సాగునీటితో పాలమూరును దేశానికే ఆదర్శంగా నిలుపుతాం : సీఎం రేవంత్ రెడ్డి**

**మహబూబ్‌నగర్, జనవరి 17 (ప్రజాజ్యోతి బ్యూరో )**

పేదరికం, నిరక్షరాస్యత, అభివృద్ధి నిరోధక శక్తులే తన అసలైన శత్రువులని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్య, సాగునీటితో పేదరికాన్ని ఓడించి తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడమే తన లక్ష్యమని ప్రకటించారు. రాష్ట్రాభివృద్ధి కోసం పరస్పరం ఇచ్చిపుచ్చుకునే ధోరణితో కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని తెలిపారు. శనివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని ఎస్‌వీఎస్ కళాశాల మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొని, జిల్లాలో రూ.1284 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, శిలాఫలక ఆవిష్కరణలు చేశారు. గిరిజన సంక్షేమం నుంచి పట్టణ మౌలిక వసతుల వరకు సమగ్ర అభివృద్ధే

-మిగతా 7లో..



### నాగర్ కర్నూల్ మున్సిపల్ వార్డుల

# రిజర్వేషన్లు ఖరారు

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**




7లో

### మరుపురాని రోజు... పాలమూరు భవిష్యత్తుకు

# అద్భుతమైన ఘట్టం

- వందల కోట్ల అభివృద్ధి శంకుస్థాపనలతో కొత్త దిశగా మహబూబ్‌నగర్
- ట్రిపుల్ ఐటీతో విద్యా విప్లవానికి నాంది
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



2లో

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

# సాధ్యం

మంత్రి దామోదర రాజనర్సింహ,రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పశు సంవర్ధక,పాడి అభివృద్ధి,మత్స్య, .క్రీడలు,యువజన శాఖ మంత్రిడాక్టర్ వాకిటి శ్రీహరి, ఎంపీలు డీకే అరుణ, మల్లు రవి, మహబూబ్ నగర్, జడ్చర్ల ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి తో కలిసి రూ. 200 కోట్ల వ్యయంతో చేపట్టే ట్రిబుల్ ఐటీ క్యాంపస్ భవన నిర్మాణానికి భూమిపూజ, శంకుస్థాపన చేశారు. అక్కడే విద్యాశాఖ ఏర్పాటు చేసిన ఎడ్యుకేషన్ స్టాల్ లను సీఎం, మంత్రులు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో సీఎం ముఖాముఖీ నిర్వహించారు. ట్రిబుల్ ఐటీ విద్యార్థులు పార్థసారధి రెడ్డి, శ్రీవిద్య, జెడ్పీ పాఠశాల విద్యార్థినులు ఆరాధ్య, ఉజ్వల, అప్సాన్ లు మహబూబ్ నగర్ జిల్లా లో ట్రిబుల్ ఐటీ కళాశాలను నిర్మించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్య పట్ల ముఖ్యమంత్రిగా మీరు చూపిస్తున్న శ్రద్ధగా సదా కృతజ్ఞతలశీ అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తరపున జిల్లా ఇన్ ఛార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ విద్యార్థులతో ముచ్చటించి వారి వారి జీవిత ఆశయాలు లక్ష్యాలను అడిగి తెలుసుకుని అభినందించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి సీఎం మాట్లాడారు. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్ కు ప్రాధాన్యత ఇచ్చారు. అందులో భాగంగానే నాగార్జున సాగర్,శ్రీశైలం, ఎస్.ఆర్. ఎస్పి ల నిర్మాణం జరిగింది. ఆయన స్ఫూర్తితో నేను కూడా ఎడ్యుకేషన్, ఇరిగేషన్ పై దృష్టిపెట్టాను. ఎడ్యుకేషన్ ఈజ్ గోయింగ్ టు సాల్వ్ యువర్ ప్రాబ్లం.. ఇరిగేషన్ ఈజ్ గోయింగ్ టు సాల్వ్ యువర్ ఫుడ్ ప్రాబ్లం అని తెలిపారు. లాంగ్వేజ్ ఈజ్ ఏ కమ్యూనికేటివ్ వెపన్.. నాలెడ్జ్ సంథింగ్ ఫ్రమ్ యు కెన్ కమ్యూనికేషన్.. లాంగ్వేజ్ ఈస్ కమ్యూనికేషన్.. బట్ నాలెడ్జ్ క్రియేట్ ఎనీ థింగ్ అని పేర్కొన్నారు. జీవితంలో ఎదగాలంటే కష్టపడడం,భాష రావడం, అవగాహన కావాలి. జ్ఞాన సంపద పెంచుకోవాలి. ముఖ్యంగా చిత్తశుద్ధి, పట్టుదల ఉండాలి అని సీఎం సూచించారు. మిడ్జిల్ మండలం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న నేను మొట్టమొదటిసారి ప్రజా జీవితంలోకి ఎంటర్ అయింది ఇక్కడనే. మిడ్జిల్ మండలం జిల్లా పరిషత్ మెంబర్ గా 2006. 2006లో జడ్పిటిసి 2007లో ఎమ్మెల్సీ, 2009లో ఎమ్మెల్యే, 2014లో మళ్ళీ ఎమ్మెల్యే, 2019లో పార్లమెంట్ సభ్యుడిగా 2023లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 17 సంవత్సరాలలో భారత దేశంలో ఉన్న అన్ని చట్టసభలలో పని చేశాను. జిల్లా పరిషత్ లో పనిచేసినా.. శాసనమండలిలో అనుభవమున్నది. శాసనసభ్యుడుగా, పార్లమెంట్ సభ్యుడుగా అనుభవం ఉన్నది. సరాసరిగా ఏ మంత్రి బాధ్యత చేపట్టకపోయినా ఈరోజు పెద్దలందరి సహకారంతోనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని మూడవ సంవత్సరంలో నా బాధ్యతను నిర్వహిస్తున్నా. దీనికి ప్రధానమైన కారణము ప్రజలకు ఏదైనా చేయాలి అవకాశం వచ్చినప్పుడు ప్రజలకు మేలు జరిగే విధంగా ఆలోచన చేయాలి ప్రపంచంతో పోటీ పడాలి అనే ఆలోచన.. మనకు ఏ విజ్ఞత ఉండాలి ఏ విజ్ఞానం ఉండాలి అనే దానిమీద ఆలోచన చేసి ఈ రోజు తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నా. ఈ విషయంలో నేను ఇచ్చే సూచన ఒక్కటే. స్వతంత్రం వచ్చినప్పుడు జామిందార్ల దగ్గర జాకీర్దారుల దగ్గర భూస్వాముల దగ్గర లక్షల ఎకరాల భూములు ఉన్నాయి. ఆనాడు ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు అగ్రికల్చర్ సీలింగ్ తీసుకొచ్చి లక్షలాది ఎకరాల భూములను ప్రభుత్వం తీసుకొని ఆదివాసీలకు బలహీన వర్గాలకు భూమిలేని నిరుపేదలకు గుర్తింపు గౌరవమే భూమి అని చెప్పి అసైన్మెంట్ పట్టాల పేరు మీద లేకపోతే పోడు భూముల పట్టాల పేరు మీద ఆదివాసులకు దళితులకు భూములు ఇచ్చారు. ఇల్లు లేని వాళ్లకు స్థలాలు ఇచ్చారు. ఈరోజు ప్రభుత్వం దగ్గర పంచడానికి భూమి లేదు మీరందరూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూమి పేదలకు పంపకాలు జరిగిపోయినప్పుడు ఏమైనా చేయాలంటే, పేదలకు ఇళ్ల పట్టాలి ఇవ్వాలంటే చాలా కష్టమైన పరిస్థితి. ఈరోజు ప్రభుత్వం వైపు నుంచి భూముల ఆశించడమో ఇతర ఏదైనా ఆర్థికంగా ఆశించకంటే మా ప్రభుత్వం ఇవ్వగలిగింది విద్యనే. విద్య ఒక్కటే మీ జీవితాలను మారుస్తుంది. విద్య ఒక్కటే మీ తల్లిదండ్రులను ఆత్మగౌరంతో తలెత్తుకునే విధంగా సమాజంలో నిలబెడుతుంది. విద్య రాని వాడు వింత పశువు అని ఎప్పుడో పెద్దలు చెప్పేది. ఈరోజు సమాజంతోని పోటీ పడాలి అని అంటే ఈ సమాజంలో అభివృద్ధి చెందిన పౌరులుగా మీకు గుర్తింపు రావాలి అని అంటే మీరు విద్యలో రాణించాలి. అందుకే ఈ రోజు విద్యనే ప్రథమ ప్రాధాన్యత కింద మా ప్రభుత్వం తీసుకొని ముందుకెళ్తుంది. ఎడ్యుకేషన్ ఇస్ మై టాప్ ప్రయారిటీ అందుకే ఈరోజు ఒక్క ట్రిబుల్ ఐటీ యే కాదు, ఇంజనీరింగ్ కాలేజ్, లా కాలేజ్ కూడా ఈరోజు పాలమూరు యూనివర్సిటీలో మహబూబ్ నగర్ జిల్లాకు ఇవ్వడం జరిగింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికియంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ విత్ 25 ఎకరాల్లో క్యాంపస్ కు 200 కోట్లు కేటాయించడం జరిగింది.ఇంతకు ముందు వేదిక మీద ప్రిన్సిపల్ సెక్రటరీని కలెక్టర్ ని, ఎస్పీని చూశాం. ఈరోజు వాళ్ళ నేపథ్యము ఊర్లో ఉన్న భూమి కాదు వాళ్ళ నేపథ్యం వాళ్ళ చదువు. చదువు ఉంది కాబట్టే దామోదర్ రాజు నరసింహ వాళ్ళ ఫాదర్ మంత్రి. దామోదర రాజనర్సింహ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో నుంచి ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ చదువుకున్నాడు కాబట్టి ఇంటరాక్ట్ అవుతున్నాడు. ఈరోజు ఒక మినిస్టర్ గా ఏ శాఖ ఇచ్చిన కూడా సమర్ధవంతం ఎందుకు నిర్వహించగలుగుతున్నాడు అంటే చదువుకున్నాడు కాబట్టి. రేపటి భవిష్యత్తుఅ కూడా చదువు మీదనే ఆధారపడి ఉంటుంది. చదువు లేకపోతే మన భవిష్యత్తు గాఢాంధకారం అవుతుంది. అందుకే ఈ జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ,లా కాలేజ్ ఇవ్వగలిగాం ఇంజనీరింగ్ కాలేజ్ మెడికల్ కాలేజ్ లా కాలేజ్, ట్రిబుల్ ఐటీ ఏమేమి కావాలో అన్నిటిని ఈరోజు మనం తెచ్చుకున్నాశీ. ఇవ్వగలిగిన స్థానంలో మనం ఉన్నాం. ఈ రోజు మనం సంతకం పెడితే పాలమూరు జిల్లా వాడు సంతకం పెడితే ఏదైనా జరుగుతుంది. మీరు చదువుకొని చదువుకుని సమాజానికి ఆదర్శంగా నిలబడే విధంగా ముందుకు వెళ్లాలి. ఇక్కడున్న విద్యార్థిని విద్యార్థులందరికీ కూడా నా సూచన ఒక్కటే. నిబద్ధత చాలా ముఖ్యం నిబద్ధత లేని చదువు గాని నిబద్ధత లేని జీవితం ప్రయాణం గాని మీకు ఉపయోగ ఉండదు. మీరు క్రమశిక్షణతో కూడుకున్న విద్యను నేర్చుకోండి. 25 సంవత్సరాల వయసొచ్చే వరకు కష్టపడండి. ఆ తర్వాత 75 సంవత్సరాలు మీరు సుఖమైన జీవితం ఉంటుంది. చదువు మీ జీవితంలో సమాజంలో మీకు గౌరవం తెచ్చిపెడుతుంది. నిన్నటి వరకు మనల్ని పట్టించుకోని వాళ్ళు కూడా ఇయ్యాల మీరు సివిల్స్ కు సెలెక్ట్ అయితే ప్రతి ఒక్కరు మీ ఇంటికి వచ్చి గౌరవిస్తారు. సివిల్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అయ్యేవాళ్ళు కూడా మనం స్కాలర్షిప్ ఇస్తున్నాం. మీరు హై టార్గెట్ పెట్టుకోండి. దాని ప్రకారం కష్టపడండి. తప్పకుండా ఈ ప్రభుత్వం అండగా నిలబడుతుంది. దేశంలో ఏ మూలకి వెళ్ళిన తెలంగాణ వాళ్ళు పాలమూరు వాళ్లు ఐఏఎస్ ఐపీఎస్ లు ఇతర రాష్ట్రాలలో ఉండాలి. మన వాళ్లు ఎవరైనా ఐఏఎస్ఐ లు ఉంటే కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు అత్యధికంగా వస్తాయి. తప్పకుండా మీ అందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. సంవత్సరం లోపు ట్రిబుల్ ఐటీ బిల్డింగ్ క్యాంపస్ క్రియేట్ చేసే చదువుకోడానికి ఒక మంచి వాతావరణాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. జీవితంలో ఏ స్థాయికి ఎదిగినా కన్న తల్లిదండ్రులను పుట్టి పెరిగిన ఊరును మరువకండి. కన్నతల్లిదండ్రులకు గౌరవం ఇవ్వని వాళు ళ్ళ కన్న తల్లిదండ్రులను మంచిగా చూసుకొని వాళ్లు ఏ స్థాయిలో ఉన్నా నిష్ప్రయోజనమే. అని సీఎం తెలిపారు. అంతకు ముందు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ.. 2008 లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయంలో బాసర శ్రీశీ ట్రిబుల్ ఐటీ కి శంకుస్థాపన జరిగిందని, మళ్ళీ ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి హాయంలో ఇక్కడ ట్రిబుల్ ఐటీ నిర్మాణానికి శంకుస్థాపన జరిగిందని అన్నారు. విద్యా, వైద్యం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. 2047 తెలంగాణ రైజింగ్ విజన్ తో ముందుకు సాగుతున్నాం అన్నారు. ఇక్కడ జైలు వస్తుండే. కానీ అది వద్దు మాకు ట్రిబుల్ ఐటీ కావాలని సీఎం ను కోరగానే మంజూరు చేశారని తెలిపారు. ఇంతటితో అయిపోలేదని విద్యార్థులకు 22 రకాల వస్తువులను ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలి అని ఆయన ఆకాంక్షించారు. గతంలో జడ్చర్ల లో 50 శాతం ఉత్తీర్ణత ఉండేదని, ఇప్పుడు 91 శాతం సాధించిందని ఆయన తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుకున్న వాళ్లే ఉన్నత స్థాయికి ఎదిగారని ఆయన చెప్పారు. జడ్చర్లలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వచ్చిందని, నవోదయ స్కూలు కూడా ఎంపీ అరుణ జడ్చర్ల కే మంజూరు చేయించారని ఆయన తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ట్రిబుల్ ఐటీ కి ఎంపికైన 13 మంది విద్యార్థులలో 5 మంది విద్యార్థులు జడ్చర్లకు చెందిన వారే ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రానా, సీఎం కార్యాలయం ముఖ్య కార్యదర్శి మాణిక రాజ్, పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ని కోలస్,ఇంటర్మీడియట్ విద్య కమిషనర్కృష్ణ భాస్కర్, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ జానకి, అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మధుసూదన్ నాయక్, ట్రిబుల్ ఐటీ మేనేజింగ్ డైరెక్టర్ గణపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మరుపురాని రోజు... పాలమూరు భవిష్యత్తుకు

# అద్భుతమైన ఘట్టం

**మహబూబ్‌నగర్, జనవరి 17 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ నగరంలోని ఎంవిఎస్ డిగ్రీ కళాశాల గ్రౌండ్ వేదికగా నిర్వహించిన ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభ పాలమూరు చరిత్రలో మరుపురాని రోజుగా నిలిచిందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన ఆయన, తెలంగాణ సాధన వెనుక ఉన్న ఆశయాలకు అనుగుణంగా పాలమూరు జిల్లాకు ఇప్పటివరకు తగిన అభివృద్ధి ఫలాలు అందలేదన్నది వాస్తవమని ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు జిల్లా సహజ వనరులు లేని ప్రాంతమని, నదులు, అడవులు, ఖనిజ సంపద లేవని పేర్కొన్న ఆయన, భగవంతుడు ఇచ్చిన ఏకైక వరప్రసాదం సరస్వతి కటాక్షం (విద్య) మరియు కృష్ణానది నీళ్లు మాత్రమేనన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్‌కు తాకట్టు పెట్టి పాలమూరు రైతులకు ద్రోహం చేసిందని, ప్రాజెక్టులు కట్టకుండా మోసం చేసి విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు.తెలంగాణ ఏర్పాటుకు ముందు ఒకలా, ఏర్పడ్డాక మరోలా పాలమూరును నిర్లక్ష్యం చేసిన గత పాలకులు జిల్లాను వెనక్కి నెట్టే ప్రయత్నం చేశారని విమర్శించారు. అయితే ఈ పరిస్థితిని మార్చాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వచ్చారని స్పష్టం చేశారు. పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని వేగంగా పూర్తి చేయాలనే సంకల్పంతో సీఎం పనిచేస్తున్నారని తెలిపారు. గత పాలకులు తడి గుడ్డలతో గొంతులు కోసినట్టుగా పాలమూరును అతలపాతాళంలోకి నెట్టారని, ఈ విషయాన్ని సీఎం అసెంబ్లీ సాక్షిగా నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలకు వివరించారని అన్నారు. అందుకే పాలమూరు జిల్లా ఎప్పటికీ ముఖ్యమంత్రి రుణపడి ఉంటుందన్నారు. గత పదేళ్లలో పాలమూరుకు ఒక కాలేజీ లేదు, ఒక విశ్వవిద్యాలయం లేదు, పేరు చెప్పుకునే ఒక్క ఉన్నత విద్యాసంస్థ కూడా రాలేదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు మేధావుల చిరకాల ఆకాంక్ష ట్రిపుల్ ఐటీ అని, ఆ కలను సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. వలసలు పోతున్న ప్రజలనే కాదు, కనుమరుగవుతున్న విద్యను కూడా పాలమూరు గడపలోకి తీసుకొచ్చిన నాయకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ట్రిపుల్ ఐటీ కోసం అడిగిన వెంటనే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా అనుమతి ఇవ్వడమే కాకుండా, భూమిపూజకు తానే వస్తానని హామీ ఇవ్వడం పాలమూరుపై ఆయనకు ఉన్న మమకారానికి నిదర్శనమన్నారు.

ఎన్నో ఏళ్లుగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లేకపోవడం మహబూబ్‌నగర్‌కు శాపంగా మారిందని, దానికి పరిష్కారంగా రూ.603 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు, రూ.220 కోట్లతో శాశ్వత తాగునీటి పథకం, రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, రూ.40 కోట్లతో నర్సింగ్ కళాశాల, రూ.20 కోట్లతో ఎంవిఎస్ డిగ్రీ కళాశాల నిర్మాణాలకు ఈరోజు శంకుస్థాపన చేయడం గర్వకారణమన్నారు.

ఉమ్మడి జిల్లా ఆత్మ మహబూబ్‌నగర్ కార్పొరేషన్ అని, ఆ ఆత్మను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదని పేర్కొన్నారు. గత పాలకులు మహబూబ్‌నగర్ గొప్పతనాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తే, ఇప్పుడు ముఖ్యమంత్రి ప్రపంచానికి పాలమూరు గొప్పతనాన్ని చాటాలనే దృఢ సంకల్పంతో ఉన్నారన్నారు. హైదరాబాద్, వరంగల్ తర్వాత మహబూబ్‌నగర్‌ను మహానగరంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో వందల కోట్ల రూపాయలతో పనులు చేపడుతున్నారని తెలిపారు.

ఎంవిఎస్ డిగ్రీ కళాశాల స్థాపించి 60 ఏళ్లు, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీగా 75 ఏళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో రూ.1400 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం నగరానికి లభించిన అరుదైన భాగ్యమని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధే లక్ష్యంగా గత రెండేళ్లుగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి జిల్లా అభివృద్ధిపై చర్చించడం చారిత్రాత్మక సందర్భంగా అభివర్ణించిన ఆయన, రాజకీయాలు కాదు అభివృద్ధియే లక్ష్యంగా ఒక కుటుంబ సభ్యుల్లా కలిసి పనిచేస్తున్నామని అన్నారు. ఇప్పటికే పాలమూరును ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చిన సీఎం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. అలాగే ఇంటర్ స్టేట్ టెర్మినల్ ఏర్పాటుకు చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలపాలని కోరారు.

రైజింగ్ తెలంగాణ 2047, విజన్ పాలమూరు 2047 ముఖ్యమంత్రి మనసులో స్పష్టంగా ఉందని పేర్కొంటూ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను అన్ని రంగాల్లో అద్భుతంగా తీర్చిదిద్దే ఈ ప్రయాణంలో ప్రజలందరూ భాగస్వాములవ్వాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.

# సర్పంచ్‌లకు శిక్షణ తరగతులు

**గద్వాల జనవరి 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
జిల్లాలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు గ్రామ పరిపాలన,అభివృద్ధిపై అవగాహన కల్పించడానికి శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు పరిపాలనపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ శిక్షణలో పంచాయతీ రాజ్ చట్టం--2018, గ్రామ పాలన విధులు,అభివృద్ధి కార్యక్రమాలు మరియు సర్పంచ్‌ల బాధ్యతలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని ఎర్రవల్లిలోని రెసిడెన్షియల్ 10వ పోలీస్ బెటాలియన్‌లో అయిదు రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనునట్లు తెలిపారు.మొదటి దశ (స్పెల్--×)శిక్షణ కార్యక్రమాలు మూడు బ్యాచులుగా జనవరి 19 నుంచి జనవరి 23 వరకు ఎర్రవల్లిలోని 10వ,పోలీస్ బెటాలియన్‌లో నిర్వహించనునట్లు తెలిపారు.బ్యాచ్-1 లో గద్వాల్ (28 గ్రామ పంచాయతీలు),కేటీ దొడ్డి (23 గ్రామ పంచాయతీలు)మండలాల నుంచి మొత్తం 51 గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు గంగా--1 హాల్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. బ్యాచ్-2 లో మల్దకల్ (25 గ్రామ పంచాయతీలు),గట్టు (27 గ్రామ పంచాయతీలు) మండలాల నుంచి 52 గ్రామ పంచాయతీలు గోదావరి--2 హాల్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.బ్యాచ్-3 లో ధరూర్ (28 గ్రామ పంచాయతీలు),వడ్డేపల్లి (10 గ్రామ పంచాయతీలు), ఉండవెల్లి (15 గ్రామ పంచాయతీలు)మండలాల నుంచి 53 గ్రామ పంచాయతీలు కృష్ణ--3 హాల్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.ఈ శిక్షణలు ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు.రెండో దశ (స్పెల్--××)శిక్షణ కార్యక్రమాలు రెండు బ్యాచులుగా ఫిబ్రవరి 9 నుండి ఫిబ్రవరి 13 వరకు నిర్వహించబడతాయని తెలిపారు.బ్యాచ్ -1 లో అయిజ



(28 గ్రామ పంచాయతీలు),ఇటిక్యాల (14 గ్రామ పంచాయతీలు),రాజోలి (11 గ్రామ పంచాయతీలు)మండలాల సర్పంచ్‌ల మొత్తం 53 మంది గంగా--1హాల్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.మనోపాడు (17 గ్రామ పంచాయతీలు),అలంపూర్ (14 గ్రామ పంచాయతీలు),ఎర్రవల్లి (15 గ్రామ పంచాయతీలు)మండలాల సర్పంచ్‌ల మొత్తం 46 మంది గోదావరి-2 హాల్ లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ శిక్షణలు ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు.సంబంధిత మండలాలకు చెందిన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు తప్పనిసరిగా హాజరై ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## ఎన్నో కష్టాలను ఎదుర్కొని తన లక్ష్యాన్ని సాధించుకున్న రికిత

### సీఎం చేతుల మీదుగా జాయినింగ్ ఆర్డర్ కాపీ అందుకున్న రికిత




**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 17:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా16- 1-2026 రోజున తన జాయినింగ్ ఆర్డర్ కాపిని అందుకున్న రికీత.రికిత బంధువులు జోగులాంబ గద్వాల జిల్లా పూడూరు గ్రామ స్నేహితులు మాట్లాడుతూ..
రికిత తల్లిదండ్రులు రవికుమార్,కళ్యాణి ల కుమార్తె రికిత వారిది మహబూబ్నగర్ జిల్లాలోని రికిత తల్లిదండ్రులు వారు కష్టం చేసుకుంటే తప్ప జీవనోపాధి గడుస్తుండే లేదంటే లేదు ఆ పరిస్థితుల్లో ఉన్నప్పటికీ తన కుమార్తెను మంచిగా చదివించి ఉన్నతమైన స్థానంలో చూడాలనేది వారి లక్ష్యం.తన కుమార్తె చదువు విషయంలో వారు కష్టపడి పని చేసి కుమార్తెను చదివించడం జరిగింది.అయితే రికిత అమ్మ కళ్యాణి అనారోగ్యముతో హాస్పటల్లో అడ్మిషన్ కావడం జరిగింది. వైద్యంకు డబ్బులు లేక ఆమె మరణించడం జరిగింది ఎందుకంటే వారి యొక్క తల్లిదండ్రులు ఆర్థికంగా బలపడిన వారు కాదు రికిత కుటుంబంలో ఎన్నో సమస్యలు ఇబ్బందులు ఉన్నప్పటికీ అవి ఏమీ లెక్క చేయకుండా తన లక్ష్యమును సాధించుకుంది రికిత. చిన్నప్పటినుండి ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఉన్నతమైన స్థానంలో నిలబడడం తను ఎంచుకున్న లక్ష్యం ముఖ్యంగా తల్లి చనిపోయింది అనే బాధ ఉన్నప్పటికీ మరో సైడు ఉన్నతమైన లక్ష్యాన్ని సాధించాలని పట్టుదల మరియూ ఆర్థిక ఇబ్బందుల వల్ల కొంతవరకు ఇబ్బంది కలిగింది అయినప్పటికీ తన లక్ష్యం సాధించే వరకు పట్టు వదలకుండగా తన లక్ష్యాన్ని సాధించుకుంది. ఇప్పట్లో ఉన్న పరిస్థితుల్లో చూస్తే డబ్బు ఉన్న వారు డబ్బు పెట్టేవారు ఉన్నా కూడా తమ పిల్లలు తమ లక్ష్యాన్ని సాధించుకోలేకపోతున్నారు.జాబు కొట్టాలంటే డబ్బుతో కూడుకున్న విషయం కానీ డబ్బు లేకపోయినప్పటికీ రికిత ఎన్నో కష్టాలను ఎదుర్కొని రికిత గ్రూప్ 4 గ్రూప్ 3 రెండిటికీ ఎలిజబుల్ కావడం చాలా సంతోషకరమైన విషయమని ఆ చుట్టుపక్కల గ్రామ ప్రజలు,బంధువులు, స్నేహితులు, రక్తసంబంధీకులు రికిత పట్టుదలను చూసి అభినందిస్తూ ఆనంద వ్యక్తపరిచారు.

## పురపాలిక ఎన్నికల మహిళా స్థానాల రిజర్వేషన్లు ఖరారు

**గద్వాల జనవరి 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
పురపాలిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీలకు నిబంధనల ప్రకారం మహిళ రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తెలిపారు.శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల నేతల సమక్షంలో డిప్ ద్వారా గద్వాల,ఐజ, వడ్డేపల్లి,అలంపూర్ మున్సిపాలిటీలకు సంబంధించిన మహిళ రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేశారు.స్థానిక సంస్థల మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ,బీసీ,జనరల్ స్థానాల్లో మహిళలకు కేటాయించాల్సిన 50% రిజర్వేషన్లను డిప్ విధానంలో ఖరారు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజనల్ డైరెక్టర్ శ్రీనివాసరావు,అదనపు కలెక్టర్ నర్సింగరావు,జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి,రాజ్ కుమార్ మున్సిపల్ కమిషనర్లు,ఇతర అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## ఎల్‌ఓసి కాపీని అందజేసిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

**-2.50.000 వేల రూపాయలు అందచేత**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 17:**
ఎమర్జెన్సీ వైద్యం కోసం అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం తిమ్మాజీ పల్లి గ్రామానికి చెందిన పరుశురాముడు కుమారుడు దినేష్ అనారోగ్యంతో బాధపడుతుండగా వారికి వైద్య ఖర్చుల నిమిత్తం శనివారం రోజున శాంతినగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ. సంపత్ కుమార్ 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల విలువగల ఎల్‌ఓసి కాపీని గ్రామ సర్పంచ్ నాగేష్ ద్వారా వారి కుటుంబ సభ్యులకు అందచేయండం జరిగింది. ఈ కార్యక్రమంలో తిమ్మాజిపల్లి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 17:**
అలంపూర్ నియోజకవర్గంలో వివిధ గ్రామాల ప్రజలు అనారోగ్య సమస్యలతో పలు ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న అనంతరం వారు సీఎంఆర్ఎఫ్ కి అప్లై చేసుకోగా ఆ 12 మంది లబ్ధిదారులకు వడ్డేపల్లి మండలం శాంతినగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం రోజున సీఎంఆర్ఎఫ్ డబ్బుల చెక్కులు పంపిణీ చేసిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ. సంపత్ కుమార్.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు,కిసాన్ సెల్ నాయకులు,సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీలు జడ్పిటిసిలు తదితరులు ఉన్నారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామిగుడి నూతన కమిటీ ఎన్నిక

**మహబూబ్‌నగర్, జనవరి 17 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మిడ్జిల్ మండలం వెలుగోముల గ్రామంలో శనివారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ నూతన కమిటీనిసర్పంచ్ సువర్ణమ్మ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఛైర్మన్ బాలు, కమిటీసభ్యులుగా పర్వతాలు, శైలజ, రామాంజనేయులు తదితరులను ఎన్నుకున్నారు. ఎన్నికైన కమిటీ సభ్యులకు గ్రామ ప్రజలు శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి, కృష్ణ, మాధవరెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

**గట్టు జనవరి 17(ప్రజా జ్యోతి):**
గట్టు మండల కేంద్రంలోని మహిళా సమైఖ్య భవనం నందు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహ్ ముక్త్ భారత్ --100 రోజుల కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలనపై సర్వీస్ ప్రొవైడర్స్‌కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసీల్దార్ విజయ్ కుమార్,సీడీపీఓ హేమలత హాజరై మాట్లాడుతూ,బాల్య వివాహాలు బాలల భవిష్యత్తును నాశనం చేస్తాయని తెలిపారు.వివాహ ఏర్పాట్లు చేపట్టే ముందు పిల్లల వయస్సును తప్పనిసరిగా ధ్రువీకరించుకోవాలని సూచించారు.బాల్య వివాహాలకు సహకరించినట్లయితే చట్టపరంగా ఒక లక్ష రూపాయల జరిమానా,రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు.బాల్య వివాహాలకు సహకరించిన వారిపై కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేయబడుతుందని తెలిపారు.పిల్లలందరూ తప్పనిసరిగా పాఠశాలల్లో ఉండాలని,“నేటి బాలలే రేపటి పౌరులు”అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ అమలు చేయాలని తెలిపారు.పిల్లలకు ఎలాంటి సమస్యలు ఉన్నా 100 లేదా 1098 నంబర్లకు



సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి నరసింహ,బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్,ఎస్ఐ శేఖర్ గౌడ్,ఎంపీవో రవి,ఎంఈఓ నల్లారెడ్డి,ఏపీఎం దేవదాస్,చైల్డ్ లైన్ సూపర్వైజర్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి దేవాలయ అభివృద్ధికి పాటుపడాలి

**మల్దకల్ జనవరి 17(ప్రజా జ్యోతి డివిజన్):**
ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి విలేకరులు తమ వంతు పాత్ర వహించి అభివృద్ధికి కృషి చేయాలని దేవాలయ చైర్మన్ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు తెలిపారు.శనివారం దేవాలయ ప్రాంగణంలో మల్దకల్ మండలానికి చెందిన విలేకరులను ఘనంగా శాలువా పూలమాలతో సత్కరించి స్వామివారి మోమెంటులు అందజేశారు.అంతకు ముందు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారిని సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,దేవాలయ బ్రహ్మోత్సవాలు దేవాలయ బ్రహ్మోత్సవాలు వైకుంఠ ఏకాదశి పర్వదినాల సందర్భంగా ఆయా దినపత్రికలలో ప్రముఖంగా ప్రచురించి దేవాలయ విశిష్టతను ప్రజలకు తెలిపారని అన్నారు.అపర తిరుపతిగా వెలసిల్లుతున్న మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి క్షేత్రం భవిష్యత్తులో ఇంకా అనేకమంది భక్తులు సందర్శించి స్వామివారి కృప కటాక్షాలకు నోచుకోవాలని ఆయన



తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన జర్నలిస్టుల తోపాటు చంద్రశేఖర్ రావు,బాబురావు,నరేందర్,దేవాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలను పాటించాలి ఎస్సై ఏ. నాగరాజు

**చిన్నంబావి, జనవరి 17 (ప్రజాజ్యోతి)**
వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. జనవరి 1 నుంచి 30వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చిన్నంబావి మండల ఎస్సై ఏ. నాగరాజు తెలిపారు.ఈ నెల 17వ తేదీన పెద్ద దగడ గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు.ఎస్సై నాగరాజు మాట్లాడుతూ.రోడ్డుపై ప్రయాణిస్తున్న సమయంలో ప్రమాదం జరిగితే ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని కాపాడి, అంబులెన్స్ పిలిపించి ఆసుపత్రికి చేర్చిన వ్యక్తికి కేంద్ర ప్రభుత్వం రూ.25 వేల పారితోషకం అందించే పథకం అమల్లో ఉందని వివరించారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకొని మానవత్వంతో ముందుకు రావాలని విద్యార్థులకు సూచించారు.ప్రతిరోజూ ఒకటి లేదా రెండు గ్రామపంచాయతీల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్దదగడ జడ్పీ హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు ఇంటివద్ద తమ తల్లిదండ్రులకు కూడా రోడ్డు భద్రత నియమాలను తెలియజేయాలని సూచించారు.బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి, కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. ప్రతి వాహనదారుడు లైసెన్స్, వాహన పత్రాలు, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు.మైనర్లకు వాహనాలు ఇచ్చినట్లయితే ప్రమాదం జరిగితే వాహన యజమానిపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, నెమ్మదిగా, జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు.రోడ్డు భద్రత వారోత్సవాల భాగంగా పెద్దదగడ గ్రామంలో చిత్రలేఖన,వ్యాసరచన పోటీలు కూడా




నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.




## భక్తి శ్రద్ధలతో షబే మెహెరాజ్ వేడుకలు



**నర్వ జనవరి 17 ప్రజా జ్యోతి**
నారాయణపేట జిల్లా నర్వ మండల జామ మస్జీద్ యందు ముస్లిం సోదరులు శుక్రవారం రాత్రి భక్తి శ్రద్ధలతో జాగారం నిర్వహించారు, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని అల్లా ను ప్రార్థించారు, అదే విధంగా లినర్వ మండల్ ముస్లిం మైనారిటీ కమిటీ తరపున సన్మానం మండల గ్రామాలలో ఈ సారి పోటీచేసి గెలిచినట్టి రాంపూర్, సీపూర్, బెక్కార్పల్లి, పెద్ద కడుమురు,జక్కనపల్లి ముస్లిం మైనారిటీకి చెందిన ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లను ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో మండల్ ప్రెసిడెంట్ సాహెబ్ హుస్సేన్ గారు, కమిటీ సభ్యులు నర్వ మండల ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, వారిలో కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఖాసిం సాబ్, బురాన్ సాబ్, సెక్రెటరీ ఖాజామియాసాబ్, వైస్ సెక్రటరీ మన్సూర్ సాబ్, ట్రేజర్ ఖలీల్ సాబ్, సిపూర్ ఖాజా సాబ్, సలీమ్ సాబ్, మొలాలి(ట్రైలర్), రఫీక్ సాబ్ (ఆటో) పెద్ద మజీద్ మొవులాలీ,ఫజల్ సాబ్, ఎక్బల్ సాబ్,అశ్వాక్ సాబ్, ఖుర్షిద్ సాబ్, సయ్యద్ మెకానిక్, ఖాజాపటేల్ సాబ్,నజీర్ సాబ్, కల్వల్ చందపాషా, జహంగీర్ పాలుగోన్నారు.

## సిఎం టార్చ కాప్ ర్యాలీలో సర్పంచ్ మరిపాకుల చిట్టెమ్మ.. ఎస్సై రామన్ గౌడ్



**కొల్లాపూర్ జనవరి 17 ప్రజా జ్యోతి**
పెంట్లవెల్లి కేంద్రంలో సీఎం టార్చ కప్ ర్యాలీ అంబేద్కర్ చివరస్త నుండి మండల ఎమ్మార్వో ఆఫీస్ జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల పక్కల ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి తదుపరి సీఎం ఫ్లెక్సీ బ్యానర్ పై చేతులు ముందుకు పెట్టిన గ్రామ సర్పంచ్ మరిపాకుల చిట్టెమ్మ ఎస్సై రామన్ గౌడ్ మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు కలసి ప్రతిజ్ఞ చేసి నినాదాలతో ర్యాలీగా అక్కడినుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీగా బయలుదేరి. అక్కడినుండి క్రీడాజ్యోతి వెలిగించి క్రీడ ప్రతిజ్ఞలు చేసి అనంతరం పాఠశాలలయాజమాన్యాల ఉపాధ్యాయులు హెచ్ఎంలు టీచర్లు విద్యార్థినీలు విద్యార్థులు అందరూ కలిసి ర్యాలీగా నినాదాలతో పట్టణ కేంద్రంలో ప్రచారం కొనసాగించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

## -ఏ.ఈ మాన్య నాయక్

**నాగర్ కర్నూల్:17 జనవరిప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ నుంచి బస్టాండ్ వరకు రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ మరమ్మతుల నిమిత్తం(నేడు)ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ మాన్య నాయక్‌శనివారం ఒక ప్రకటనలు తెలిపారు. కావున స్థానిక ప్రజలు,వ్యాపారస్తులు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించగలరని కోరారు.

# 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ పగిడాల శ్రీనివాస్



**కొల్లాపూర్ జనవరి 17 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ పట్టణ కేంద్రానికి చెందిన క్రీడాకారుడు అరవింద్ క్రీడారంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని క్రీడలను ప్రోత్సహిస్తూ అరవింద్ కు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన పగిడాల రూలర్ డెవలప్మెంట్ సమస్త అధినేత ప్రజా వైద్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్. 1994 సంవత్సరంలో కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో పగిడాల రూలర్ డెవలప్మెంట్ సంస్థ నిర్మించి నియోజకవర్గంలో ఉన్న చుట్టుముట్టు పల్లెల ప్రజలకు అనేక ఉచిత సేవలు అందించిన పగడాల రూలర్ డెవలప్మెంట్ సంస్థ. ప్రజా వైద్యులు నాటి నుండి నేటి వరకు అదే స్ఫూర్తితో విద్య వైద్య రంగాలలో ఉచితంగా ప్రజలకు సేవలు అందిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ అనేక రంగాలలో యువత ముందుండాలని పట్టుదల గమ్యం లక్ష్యం చేరుకునే విధంగా దృఢ సంకల్పంతో విద్యార్థులు చదవాలి ఆ చదువుతో విద్యార్థుల జీవిత తలరాతలు మార్చుకునే ఆయుధముగా చదువు నేర్చుకోవాలి అనే సూచనలు ప్రతి పల్లెల్లో పగిడాల రూలర్ డెవలప్మెంట్ సంస్థ మోటివేషన్, పల్లెల్లో కాయ కష్టం చేసుకుని జీవన ఉపాధి గడుపుతున్న బడుగు బలహీన వర్గాల జాతి ప్రజలు ఇంటిలో పూట గడవని స్థితి వ్యవస్థలో ఉన్న కుటుంబాలను అదేవిధంగా పెళ్లిళ్లు శుభకార్యాలకు గృహప్రవేశాలకు ఆర్థిక సహాయాలు పగిడాల రూలర్ డెవలప్మెంట్ సమస్త తరపున ఉచిత సేవలు ఇప్పటికీ ఆదరిస్తుంది, రాజకీయంగా పదవి లేకపోయినా గ్రామ గ్రామాలలో బడుగు బలహీన వర్గాల ప్రజలను ప్రతినిత్యం కంటికి రెప్పలా చూసుకుంటూ వారి మంచి చెడ్డలను పలకరిస్తూ నాటి నుండి నేటి వరకు అదే స్ఫూర్తితో కొనసాగుతున్న పగిడాల రూలర్ డెవలప్మెంట్ సంస్థ. నియోజకవర్గంలో ఉన్న 130 గ్రామాలలో గ్రామ గ్రామాన పగిడాల రూలర్ డెవలప్మెంట్ సమస్త అభిమానులు నాటి నుండి నేటి వరకు సంస్థలో పని చేస్తున్నారు, సంస్థ తరఫున వనపర్తి జిల్లా నాగర్ కర్నూల్ జిల్లా ప్రాంతవాసులకు ఉచిత కంటి ఆపరేషన్లు సిజరింగ్ ఆపరేషన్ మహిళలకు డెలివరీలు నాటి నుండి నేటి వరకు పగడాల రూలర్ డెవలప్మెంట్ సంస్థ తరఫున ఉచిత సేవలు అందిస్తుంది,

# అలంపూర్ అభివృద్ధిని చూసి ఓర్వలేని బిఆర్ ఎస్ నాయకులు

## -అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అడ్డుపడుతున్న నాయకులు
## -మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ పై విమర్శలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 17:**

అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ పై వస్తున్నటువంటి ఆరోపణలను బట్టి కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..అలంపూర్ నియోజకవర్గంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ. సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంచేపట్టినటువంటి ప్రతి కార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తూ ఉండగా సంపత్ కుమార్ ఎమ్మెల్యేగా బరిలోకి దిగితే అలంపూర్ ప్రజలు ఓడించినారు.అయిన అలంపూర్ ప్రజల కొరకు అభివృద్ధి కొరకు ఆయన ముఖ్యమంత్రి ద్వారా అలంపూర్ అభివృద్ధి కొరకు ఎన్నో నిధులు తీసుకొచ్చి ఓటు వేసిన వెయ్యకపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇస్తున్న ప్రతిదీ ప్రజలకు అందే విధంగా ప్రజలకు మంచి చేస్తుంటే ఈ బిఆర్ఎస్ నాయకులు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు తనతో పాటు కొందరు నాయకులు సంపత్ కుమార్ మీద లేనిపోని ఆరోపణలు చేస్తూ మాట్లాడడం తగదు.సంపత్ కుమార్ ఏదైన అవినీతి చేసినేది మీ దగ్గర ఎవిడెన్స్ ఉంటే అవి తీసుకురండి మీలాగా అవినీతి చేయడం మీలాగా మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి ఓట్లు వేయించుకొని గెలవడం మీరు చేసిన మోసం అలంపూర్ ప్రజలంతా ఎవరు ఏమి చేస్తున్నారు అనేది గమనిస్తూ ఉన్నారు. మరియు అంత మాత్రమే కాకుండా ఇంతవరకు అలంపూర్ ప్రజలకు మీరు ఏమేమి అభివృద్ధి చేసినారో చెప్పాలని మాట్లాడారు.మా సంపత్ కుమార్ నీ అలంపూర్ ప్రజలు మోసం చేసిన కూడా అయిన అలంపూర్ ప్రజలపై ఆయనకు ఉన్నటువంటి ప్రేమను బట్టి ప్రజలకు మంచి చేయాలన్నదే ఆయన లక్ష్యం ఆయన లక్ష్యం. అలంపూర్ నీ అభివృద్ధి చేయాలని సంపత్ కుమార్ పరాటపడుతుంటే ఈ అలంపూర్ ప్రజలు బాగుపడుతుంటే అభివృద్ధిని చూసి ఓర్వలేక ఈర్ష పగ ద్వేషంతో సంపత్ కుమార్ మీద లేనిపోనిందలు వేయడం సరైనది కాదని ఖబర్దార్ బిఆర్ఎస్ పార్టీ నాయకులరా అని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు.నేషనల్ హైవే 44 పై జరుగుతున్న పనులు చేస్తున్న భ్రమర కంపెనీ మరియు లోకల్ జెసిపి ఓనర్ చేసుకున్న ఒప్పందంపై వారిద్దరి మధ్య తేడా వస్తే మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ దగ్గరికి వచ్చిన జెసిపి ఓనర్ కు ఇవ్వవలసిన పైసల పై సంపత్ కుమార్ భ్రమరా కంపెనీ యజమానితో జేసీబీ ఓనర్ అయిన భాషకు 8 లక్షల రూపాయలు ఇవ్వాలని చెప్పినందుకు దాన్ని కాస్త ఎనిమిది కోట్లు చేసి గుమస్తా తెలంగాణ పత్రికలో ప్రచురించి మాజీ ఎమ్మెల్యే పై బురద చల్లుతున్నారు.నిజంగా బిఆర్ఎస్ నాయకులకు చీము నెత్తురు దమ్ము ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రండి మీ బడా నాయకులు ఆక్రమించుకున్న భూ దందాలు ఏమిటో నిరూపిస్తాం.అలంపూర్ శాసనసభ్యుడు ఒక్కరోజు కూడా అలంపూర్ అభివృద్ధి గురించి కానీ ఓటు వేయించి గెలిపించిన ప్రజలను గాని వారికి కావాల్సిన వస్తువులపై ఒక్కరోజు కూడా అసెంబ్లీలో మాట్లాడానికి వీలు కాదు కానీ అలంపూర్ నియోజకవర్గం అభివృద్ధి కొరకుకృషి చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను విమర్శించడం నీకు తగదన్నరు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్డీఎస్ మాజీ చైర్మన్ తెలంగాణ సీతరామిరెడ్డి, గ్రంథాలయం చైర్మన్ నీలి శ్రీనివాసులు,మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్,వల్లూరు సర్పంచ్ రవి ప్రకాష్,మాస్టర్ షేక్షావలి చారి, ఇస్మాయిల్,మహమ్మద్ సిరాజ్,అడ్డాకుల రాము, ప్రగటూరు గోపాల్, జగన్మోహన్ నాయుడు, గ వెంకటేష్,బైలాపురం రమణగారు క్యాతూర్ మద్దిలేటి పాల్గొన్నారు.

## సిఎం టార్చ కాప్ ర్యాలీలో మండల విద్యాధికారి

**కొల్లాపూర్ జనవరి 17 ప్రజా జ్యోతి**

పట్టణ కేంద్రంలో సీఎం టార్చ కప్ ర్యాలీ అంబేద్కర్ చివరస్త నుండి మండల ఎంఈఓ ఆఫీసు ఎంపీడీవో ఆఫీస్ ముందర జగజీవన్ రావ్ విగ్రహం ముందర నుండి సీఎం ప్లెక్సీ బ్యానర్ తో అందరూ కలిసి నినాదాలతో ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి అక్కడినుండి క్రీడాజ్యోతి వెలిగించి క్రీడ ప్రతిజ్ఞలు చేసి అనంతరం పాఠశాలలయాజమాన్యాల ఉపాధ్యాయులు హెచ్ఎంలు టీచర్లు విద్యార్థినీలు విద్యార్థులు అందరూ కలిసి ర్యాలీగా నినాదాలతో పట్టణ కేంద్రంలో ప్రచారం కొనసాగించారు.



## మాజీ మంత్రులను కలిసిన బాసు హనుమంతు నాయుడు, బిఎస్ కేశవ్, ఆంజనేయులు గౌడ్



**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 17:**

మాజీ మంత్రులు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,హరీశ్ రావు తో పాటు ఉమ్మడి మహబూబ్నగర్ నాయకుల సమావేశంలో గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు,స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా.ఆంజనేయులు గౌడ్ గద్వాల మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్.కేశవ్ సమావేశం కావడంతో అనంతరం కేటీఆర్, హరీష్ రావు మాట్లాడుతూ..ఇప్పుడు జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో గద్వాల మున్సిపల్ గడ్డపై గులాబీ జెండా ఎగరవేయాలని వారు మాట్లాడడం జరిగింది.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి,జనవరి 17 (ప్రజా జ్యోతి):**

కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన బల్గం యాదమ్మ రాత్రి మరణించింది ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణ రెడ్డి, ఉప సర్పంచ్ నిజాముద్దీన్, వారి ఇంటికి వెళ్లి మృతదేహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. అధైర్య పడొద్దు మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు తక్షణమే 5000/- వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అందజేసిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, మాజీ సర్పంచ్ దేశం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు, వార్డు సభ్యులు వట్టేపు కిషోర్, డొక్క మల్లేష్, బిజినపల్లి బాలరాజు, మేకల బాలరాజ్, కంకల జంగమయ్య, మాజీ వార్డు సభ్యులు పురం రాంరెడ్డి, నరేష్ గౌడ్, డొక్కా లింగం, నాయకులు కంకల పాపయ్య, చింతకాయ లక్ష్మయ్య, కుమ్మరి వెంకటయ్య, ఆవ ఐలేను, తాంద్ర తిరుపతి, కంకల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీలకు యం వినుత శ్రీ ఎంపిక

**కల్వకుర్తి, జనవరి 17 (ప్రజా జ్యోతి):**

కల్వకుర్తి పట్టణానికి చెందిన యం వి వినుత శ్రీ జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైంది. కల్వకుర్తి పట్టణంలోని రాష్ట్ర క్రీడ ప్రాధికారిత సమస్త ఆధ్వర్యంలో కల్వకుర్తి మినీ స్టేడియంలో డి ఎస్ ఏ ఉచిత ఫుట్ బాల్ కోచింగ్ సెంటర్ నందు శిక్షణ పొందుతున్న వినత శ్రీ,, ఈనెల 22 వ తేదీ నుంచి 26 వ తేదీ వరకు మణిపూర్ రాష్ట్రంలోని ఇంఫాల్ జిల్లా లో జరిగే జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీలో పాల్గొంటారని, జిల్లా యువజన అధికారి సీతారాం శనివారం తెలిపారు. ఫుట్ బాల్ కోచ్ గా వెంకట్ రాములు వ్యవహరిస్తున్నారు. జాతీయస్థాయి ఫుట్ బాల్ క్రీడా పోటీలకు ఎంపికైన వినుత శ్రీ ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అభినందించారు.



# కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా రిపోర్టర్లు సిద్ధం

**రిపోర్టర్లు జర్నలిజనికే అంకితమ**
**రాజకీయానికి ఎలిజిబుల్ కారా**
**రౌడీలు గుండాలు ప్రజా ప్రతినిధులు కావచ్చు**
**కానీ రిపోర్టర్లు ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్లు కాకూడదా**
**భారత రాజ్యాంగంలో ఎక్కడైనా**
**రిపోర్టర్లు కౌన్సిలర్లుగా నిలబడకూడదు**
**అని రాజ్యాంగంలో రాసి ఉన్నదా**



**కొల్లాపూర్ జనవరి 14 ప్రజా జ్యోతి**

40 సంవత్సరాలుగా వివిధ పత్రిక సంస్థ రంగంలో పనిచేస్తున్నా రిపోర్టర్లు జరగబోయే కొల్లాపూర్ మునిసిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా నిలబడడానికి సిద్ధమవుతున్న రిపోర్టర్లు. వివిధ రాజకీయ పార్టీలో పనిచేస్తున్న నాయకుల కన్నా మిన్నంగా రిపోర్టర్లకు సమాజం సొసైటీలో జరుగుతున్న సమస్యల పైన పూర్తి అవగాహన తెలిసి ఉంటుంది కాబట్టి జర్నలిజం లో పనిచేస్తున్న రిపోర్టర్లకు వివిధ రాజకీయ పార్టీల నుండి అవకాశం కల్పించాలని కొల్లాపూర్ పట్టణ మునిసిపల్ కేంద్రంలో ఉన్న 19 వార్డుల ప్రజల అభిప్రాయాలను తెలుపుతున్నారు, ఎందుకంటే జర్నలిస్టుకు ప్రభుత్వం పాలన పైన ప్రజల ప్రజల పట్ల అవగాహన ఎక్కువ బాధ్యతగా ఉంటారు కాబట్టి వారికి ప్రజల సమస్యలపై అవగాహన ఉంటుంది. కొల్లాపూర్ మునిసిపల్ ఎన్నికల్లో రిపోర్టర్లు కౌన్సిలర్లుగా పోటీకి సిద్ధం, వివిధ రాజకీయ పార్టీలు రౌడీలకు గుండాలకు పార్టీ నామినేషన్ బీఫామ్ చేతులకు ఇస్తుంటే జర్నలిజంలో 40 సంవత్సరాలు ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలిచి ప్రజల సమస్యలు ప్రభుత్వ వార్తలను సమాజానికి తెలియపరుస్తూ ప్రజాసేవలో పనిచేస్తున్న రిపోర్టర్లకు పార్టీల బీఫామ్ టికెట్లు ఎందుకు ఇవ్వరని స్థానిక వార్డులో ఉన్న ప్రజలుఆరోపిస్తున్నారు.

ఆర్థిక శాస్త్రవేత్తల దగ్గర రాజకీయ నాయకులు

ప్రజలు వాడే నిత్యవసర సరుకుల ధరలపై ప్రభుత్వాలు పెంచి వసూలు చేస్తారు బూర్జావా దోపిడీ పార్టీలు కోట్ల రూపాయలు పారిశ్రామిక వేతల దగ్గర తీసుకుంటారు ఎందుకంటే గల్లీలో అయినా ఢిల్లీలో అయినా అధికారంలోకి మేము వచ్చిన తర్వాత మీకు వ్యాపారానికి పర్మిషన్లు ఇస్తామంటూ కోట్ల రూపాయలు రాజకీయ నాయకులు తీసుకుంటారు ఆ డబ్బులను గ్రామాలలో ఎన్నికల సందర్భానికి ప్రజల నుండి ఓట్లు వేయించుకోవడానికి ఆ డబ్బులను ఖర్చు ప్రజలకు సారా సీసలు డబ్బు బిర్యాని ప్యాకెట్ల రూపంలో గ్రామాలలో ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఆ డబ్బులు ఎదగల్లుతారు. అనంతరం రాజ్యాధికారం చే జిక్కించుకోవడానికి పెద్ద డ్రామాలు అనంతరం ప్రభుత్వ భూములను ప్రజల భూములను 99 పైసలకే పారిశ్రామిక వేతలకు దారా దత్తంగా అప్పగిస్తారు, పారిశ్రామిక వేతలు ఇదే భూములను బ్యాంకుల్లో తనకా పెట్టి ప్రజలు బ్యాంకులలో దాచుకున్న డబ్బులు లోనుల రూపంలో అతి తక్కువ వడ్డీకి కోట్ల రూపాయలు తీసుకుంటారు. పరిశ్రమలలో వచ్చిన లాభాలను జేబులో వేసుకుంటారు నష్టాలు వచ్చాయని దొంగ లెక్కలు చూపి దివాలా తీశామని చెబుతారు ప్రభుత్వం వారు బ్యాంకుల దగ్గర తీసుకున్న లోన్లను రద్దు చేస్తుంది ప్రభుత్వం ఆ అప్పును ప్రజలు వాడే నిత్యవసర సరుకుల ధరలపై పెంచి వసూలు చేసి బ్యాంకు అప్పులు తీరుస్తారు, భారతీయ మూల వారసులైన బహుజనులారా ఈ బూర్జువా ప్రభుత్వాలు ఎవరి అభివృద్ధి కోసం పనిచేస్తున్నాయో మీకు గ్రామాలలో అర్థమవుతుందా ప్రజలారా ఆలోచించండి.భారతీయ ఆర్థిక శాస్త్రవేత్తలారా బూర్జువా దోపిడీ పాలకుల ఆర్థిక సూత్రాలు మతాల బులు మీకు అర్థమవుతున్నాయా.

## 15 మంది ల్యాబ్ టెక్నీషియన్లకు నియామక ఉత్తర్వులు జారీ

**-జిల్లాలోని పి. హెచ్.సి లలో ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు భర్తీ**
**-మెరుగైన పరీక్షలు,ప్రజా ఆరోగ్య సేవలకు తోడ్పాటు కావాలి**
**-జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే.రవికుమార్**



**నాగర్ కర్నూల్: జనవరి 17ప్రజా జ్యోతి**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పరీక్ష ద్వారా ఎంపికైన ల్యాబ్ టెక్నీషియన్లు 15 మంది నాగర్ కర్నూల్ జిల్లాలో పనిచేయుటకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో విధులలో చేరుటకు రిపోర్టుచేయడం జరిగిందని,కొత్తగా నియమితులైన ల్యాబ్ టెక్నీషియన్లు వివిధ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో విధులలో చేరేందుకు నియామకఉత్తర్వులను శనివారం జిల్లా వైద్యాధికారి డాక్టర్. కే.రవికుమార్ అందజేశారు. గ్రామీణ మరియు ట్రైబల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో15 మంది ల్యాబ్ టెక్నీషియన్ కొత్తగా చేరడంతో మూత్ర,రక్త పరీక్షలకు కొరత తీరినదని నూతనంగా ఎంపికైన ల్యాబ్ టెక్నీషియన్లు ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవ అందించుటకు తోడ్పాటు కావాలని,గిరిజన గ్రామీణ ప్రాంతాలలో ల్యాబ్ టెక్నీషియన్ల కొరత తీరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది భరత్ కుమార్,ల్యాబ్ టెక్నీషియన్ సంఘ జిల్లా అధ్యక్షులు పి.కళ్యాణ్,రేనయ్యా,నూతన ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగులు పాల్గొన్నారు

## కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతిగృహ పునఃప్రవేశ శుభవేళ...!

**చిన్నంబావి,జనవరి 17(ప్రజాజ్యోతి)**

చిన్నంబావి : మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతిగృహం పునః ప్రారంభ కార్యక్రమంలో శనివారం ఉదయం ఇంచార్జి వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ –గడచిపోయిన సంక్రాంతి మీ అందరి జీవితాల్లో సరికొత్త క్రాంతి నింపినందుకు అనందంగా ఉంది.ఈ సందర్భంగా పాఠశాలలు మళ్ళీ పునః ప్రారంభమైన సందర్భంగా ప్రతి ఒక్కరికీ అభినందనలు.శుభాభినందనలు.సెలవులు ముగిశాయి.ఇక పరీక్షలే మిగిలాయి.మనకున్న తక్కువ సమయంలో ప్రతి ఒక్కరు మంచిగా చదివి రాబోయే వార్షిక పరీక్షలలో మంచి ర్యాంకు సాధించి,అనుకున్న లక్షానికి చేరువ కావాలని ఆకాంక్షిశీచారు.ఇటీవల వనపర్తి జిల్లా స్థాయిలో ఇఎల్ టిఎ వారు నిర్వహించిన ఇంగ్లీష్ ఉపన్యాస పోటీలో మన హాస్టల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్న సాయి కుమార్ కి తృతీయ స్థానం రావడం గర్వించదగ్గ విషయం.అదేవిధంగా,వనపర్తి జిల్లా సైన్స్ ఫెయిర్ పోటీలో మన హాస్టల్ విద్యార్థుల జట్టుకు రెండవ స్థానం సాధించడం మరో ఘనత.అంతేకాదు,గడచిన జిల్లా స్థాయి అనేక జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలో అనేక ర్యాంకులు సాధించడం చెప్పుకోదగ్గ విషయం.ఇదే స్ఫూర్తితో ఇకముందు కూడ ప్రతి పోటీలో ఉత్సావంతో పాల్గొని మొదటి ర్యాంకు సాధించాలని,,మన చిన్నంబావి మండలం జిల్లాలో చివర్లో ఉండవచ్చునేమో గాని,చదువులో,,సామర్థంలో కాదని నిరూపించాలని అన్నారు.చివరగా,ఇకముందు జిల్లా స్థాయిలోనే కాదు.రాష్ట్ర,జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచి,చిన్నంబావి మండలానికి దేశవ్యాప్తంగా గుర్తింపు తేవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి తో.పాటు,విద్యార్థులు,వర్కర్స్ నరేష్,గోవిందు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం బహిరంగ సభలో పాల్గొన్న అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

**-ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికిన సంపత్ కుమార్**
**-మహబూబ్ నగర్ ట్రిబుల్ ఐటీ కి శాశ్వత భవనానికి శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 17:**

మహబూబ్ నగర్ జిల్లాలో శనివారం రోజున ఈవీఎస్ డిగ్రీ కాలేజీ లో నిర్వహించిన భారీ బహిరంగ సభకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెలికాప్టర్ లో మహబూబ్ నగర్ కి చేరుకున్న ముఖ్యమంత్రి కి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ. సంపత్ కుమార్ శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.సంపత్ కుమార్ ముఖ్యమంత్రి తో కలిసి 200 కోట్లతో రూపాయలతో ట్రిబుల్ ఐఐఐటీ శాశ్వత భవనానికి




భూమి పూజ కార్యక్రమం చేశారు అనంతరం కాలేజ్ గ్రౌండ్ లో జరిగిన బహిరంగ సభ సమావేశా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి,ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి,ఎంపీలు మల్లు రవి,డీకే అరుణ,ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

## మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం- పవర్ హిటర్స్ టీం

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**

దీపావళి గంగమ్మ పాము కాటు జాతర సందర్భంగా నిర్వహించినటువంటి వీపనగండ్ల ప్రీమియర్ లీగ్ సీజన్ 5 విపిఎల్ లో విజేతగా నిలిచిన పవర్ హిటర్స్ టీం మొదటి బహుమతి గెలుపొందిన పవర్ హిటర్స్ టీం వీపనగండ్ల గ్రామానికి చెందినటువంటి నిరుపేద కుటుంబమైన పంచర్ షాప్ నిర్వహించే రాజు కుటుంబానికి చెందిన కుమార్తె అఖిల 2025 సంవత్సరం నీట్ లో ఉత్తమ ర్యాంకు సాధించి వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఎంబిబిఎస్ కళాశాలలో సీటు పొందింది అయితే ఆర్థిక పరిస్థితులు చదువుకు అడ్డంకిగా మారుతున్న వేళ ఆమె పరిస్థితిని తెలుసుకున్న పవర్ హిట్టర్స్ టీం ముందుకు వచ్చి టీం స్పాన్సర్స్ గుండాపల్లి కరుణాకర్ రెడ్డి ఆలోచన మేరకు టీం కెప్టెన్ అడ్వకేట్ కిట్టు యాదవ్ తో పాటు టీం సభ్యులు కలిసి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల ఎంబిబిఎస్ పూర్తి చేసిన తర్వాత నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించే వైద్యరాలిగా ఎదగాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మహేష్ కురుమయ్య అంజి దామోదర్ బాలకృష్ణ నాగేష్ తదితరులు పాల్గొన్నారు



# పేదరికం, నిరక్షరాస్యతే నా శత్రువు

లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రూ.10 కోట్లతో గిరిజన బాలుర వసతి గృహ భవనం, రూ.220.94 కోట్లతో మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ పరిధిలో త్రాగునీటి సరఫరా పథకం, రూ.603 కోట్లతో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ, రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, రూ.20.50 కోట్లతో ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ అదనపు కళాశాల భవనాలు, రూ.40 కోట్ల డీఎంఈ నిధులతో నూతన నర్సింగ్ కళాశాల భవనాలకు సంబంధించిన శిలాఫలకాలను సీఎం ఆవిష్కరించారు. పాలమూరు జిల్లా కష్టానికి మారుపేరని, దేశంలో ఎక్కడ నిర్మాణాలు జరిగినా అందులో పాలమూరు ప్రజల శ్రమ ఉంటుందని సీఎం పేర్కొన్నారు. జిల్లాలో వెనుకబాటుతనానికి ప్రధాన కారణం విద్య, సాగునీటి లోటేనని గుర్తు చేశారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు పాలమూరు బిడ్డ అయితే, 75 ఏళ్ల తర్వాత మళ్లీ పాలమూరు బిడ్డకు ముఖ్యమంత్రి అవకాశం రావడం గర్వకారణమని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పాలమూరులో విద్య, సాగునీటిని ప్రతి ఇంటి గడపకు తీసుకొస్తామని ప్రకటించారు. గత పదేళ్లలో జిల్లాకు ఒక్క కొత్త ప్రాజెక్టు మంజూరు చేయలేదని, ఉన్న ప్రాజెక్టులనూ పూర్తి చేయలేదని విమర్శించారు. సంగంబండ పగుళ్ల మరమ్మతులకు తగిన నిధులు ఇచ్చి ఉంటే 12 వేల ఎకరాలకు సాగునీరు అందేదని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సంగంబండకు నిధులు మంజూరు చేయడంతో పాటు మక్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకాలకు 7.5 టీఎంసీ కేటాయించిందని తెలిపారు. జూరాల వద్ద కొత్త వంతెన నిర్మాణానికి రూ.123 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. విద్య, సాగునీటికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి ఐఐఎం మంజూరు చేయించి మహబూబ్‌నగర్ జిల్లాలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారు. పాలమూరు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి దేశసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, ప్రతి గ్రామంలో ఇళ్ల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. రాష్ట్రంలోని 3.16 కోట్ల మందికి సన్నబియ్యం, 52 లక్షల మందికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, 1000 బస్సులను మహిళల యాజమాన్యంలోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. 65 లక్షల మహిళలకు



ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశామని, త్వరలో మున్సిపాలిటీ పరిధిలోనూ పంపిణీ చేస్తామని ప్రకటించారు.

సీఎం కప్--2 ఆవిష్కరణ

జనవరి 17 నుంచి గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న సీఎం కప్ రెండో ఎడిషన్‌కు సంబంధించిన రోలింగ్ షీల్డ్, జెర్సీ, పోస్టర్, బ్రోచర్లు, క్రీడాకారుల టీషర్టులను ముఖ్యమంత్రి క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ఆవిష్కరించారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని 1100 మంది మైనారిటీ మహిళలకు 'రేవంత్ అన్న కా భరోసా' పథకం కింద 25 మందికి కుట్టు మిషన్లు అందజేశారు. అలాగే 4281 మహిళా సంఘాలకు రూ.356 కోట్ల బ్యాంక్ లింకేజీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, విద్య, వైద్యం, సామాజిక భద్రత రంగాల్లో ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. మహబూబ్‌నగర్‌ను విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ, జిల్లాభివృద్ధికి ముఖ్యమంత్రితో కలిసి పనిచేస్తానని, కేంద్ర ప్రభుత్వ నిధులు సాధించేందుకు ప్రధాని నరేంద్ర మోదీని కలుస్తానని తెలిపారు. జాతీయ రహదారులు, రైల్వే అభివృద్ధి పనులకు కేంద్రం పూర్తి నిధులు అందిస్తోందని పేర్కొన్నారు.

బహిరంగ సభకు అధ్యక్షత వహించిన మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, నేటి రోజు జిల్లా అభివృద్ధి చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రూ.1400 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన జరగడం జిల్లా ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. పాలమూరును వలసల జిల్లాగా కాకుండా విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమల కేంద్రంగా తీర్చిదిద్దడమే సీఎం లక్ష్యమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు

నాగర్ కర్నూల్: జనవరి 17ప్రజా జ్యోతి

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేయడం జరిగిందని కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమీకృతకార్యాలయ సమావేశ భవనంలో అదనపు కలెక్టర్ దేవ సహాయంతోకలిసి గుర్తింపుపొందిన రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌మాట్లాడుతూ నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ లోని24 వార్డులకు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి జరిగిందని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన, తరగతులు, జనరల్ మహిళ, జనరల్ స్థానాలకు రిజర్వేషన్ల ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులకు సంబంధించి 1వ,వార్డు బిస జనరల్,2వ వార్డు జనరల్,3వ,వార్డు ఎస్సి, 4,వార్డు జనరల్,5వ,వార్డు జనరల్,6వ, వార్డు ఎస్సీ జనరల్,7వ,వార్డు జనరల్ విమెన్,8వ.వార్డు జనరల్,9వ,వార్డు బీసీ విమెన్,10వ,వార్డు బీసీ జనరల్,11వ,వార్డు విమెన్ జనరల్,12వ, వార్డు విమెన్ జనరల్,13వ,వార్డు ఎస్సీ జనరల్,14వ, వార్డు బీసీ విమెన్,15వ, వార్డు విమెన్ జనరల్, 16వ,వార్డు జనరల్,17వ, వార్డు విమెన్ జనరల్, 18వ,వార్డు బీసీ విమెన్,19వ, వార్డు జనరల్ విమెన్,20వ,వార్డు బీసీ జనరల్,21వ,వార్డు ఎస్టీ జనరల్,22వ,వార్డు బీసీ విమెన్,23వ,వార్డు బీసీ జనరల్,24వ,వార్డు జనరల్ ఐనట్లు అధికారికంగా ధ్రువీకరించిన సమాచారాన్ని తదుపరిగా విడుదల చేయడం జరుగుతుందని,ప్రాథమిక ఆధారంగా వార్డుల వారీగా రిజర్వేషన్లను విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ముసిపల్ కమీషనర్లు,వివిధ పార్టీల ప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత

**మహబూబ్‌నగర్, జనవరి 17 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో ఆశా కార్యకర్తల కోసం నూతనంగా నిర్మించనున్న విశ్రాంతి షెడ్ పనులకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ షెడ్ నిర్మాణానికి రూ.20 లక్షల ముడా నిధులను వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల నుంచి రోగులను ఆసుపత్రికి తీసుకువచ్చే ఆశా కార్యకర్తలు ఎంతో శ్రమతో పనిచేస్తున్నారని, వారు ఆసుపత్రి వద్ద విశ్రాంతి తీసుకునేందుకు కనీస వసతులు కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్మాణాన్ని చేపట్టామని అన్నారు. ప్రజారోగ్య వ్యవస్థలో ఆశా కార్యకర్తల పాత్ర కీలకమని, వారి సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ఆరోగ్య సేవలను ప్రజల వద్దకు చేరవేస్తూ, మాతా, శిశు ఆరోగ్యం, వ్యాధుల నివారణ వంటి అంశాల్లో అహర్నిశలు సేవలందిస్తున్నారని ఆయన ప్రశంసించారు. వారి సేవలకు తగిన గౌరవం, మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రాగిణి, హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు సిజే బెనహార్ తదితరులు పాల్గొన్నారు.



## కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతిగృహ పునఃప్రవేశ శుభవేళ...!

చిన్నంబావి,జనవరి 17(ప్రజాజ్యోతి)

చిన్నంబావి : మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతిగృహం పునః ప్రారంభ కార్యక్రమంలో శనివారం ఉదయం ఇంచార్జి వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ –గడచిపోయిన సంక్రాంతి మీ అందరి జీవితాల్లో సరికొత్త క్రాంతి నింపినందుకు అనందంగా ఉంది. ఈ సందర్బంగా పాఠశాలలు మళ్ళీ పునః ప్రారంభమైన సందర్బంగా ప్రతి ఒక్కరికీ అభినందనలు. శుభాభినందనలు. సెలవులు ముగిశాయి. ఇక పరీక్షలే మిగిలాయి. మనకున్న తక్కువ సమయంలో ప్రతి ఒక్కరు మంచిగా చదివి రాబోయే వార్షిక పరీక్షలలో మంచి ర్యాంకు సాధించి,అనుకున్న లక్షానికి చేరువ కావాలని ఆకాంక్షిశీచారు. ఇటీవల వనపర్తి జిల్లా స్థాయిలో ఇఎల్ టిఎ వారు నిర్వహించిన ఇంగ్లీష్ ఉపన్యాస పోటీలో మన హాస్టల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్న సాయి కుమార్ కి తృతీయ స్థానం రావడం గర్వించదగ్గ విషయం. అదేవిధంగా,వనపర్తి జిల్లా సైన్స్ ఫెయిర్ పోటీలో మన హాస్టల్ విద్యార్థుల జట్టుకు రెండవ స్థానం సాధించడం మరో ఘనత. అంతేకాదు,గడచిన జిల్లా స్థాయి అనేక జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలో అనేక ర్యాంకులు సాధించడం చెప్పుకోదగ్గ విషయం. ఇదే స్ఫూర్తితో ఇకముందు కూడ ప్రతి పోటీలో ఉత్సావంతో పాల్గొని మొదటి ర్యాంకు సాధించాలని,,మన చిన్నంబావి మండలం జిల్లాలో చివర్లో ఉండవచ్చునేమో గాని,చదువులో,,సామర్థంలో కాదని నిరూపించాలని అన్నారు. చివరగా,ఇకముందు జిల్లా స్థాయిలోనే కాదు. రాష్ట్ర,జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచి,చిన్నంబావి మండలానికి దేశవ్యాప్తంగా గుర్తింపు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి తో. పాటు,విద్యార్థులు,వర్కర్స్ నరేష్,గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ మునిసిపల్ 19 వార్డుల రిజర్వేషన్లు

**కొల్లాపూర్ 17 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో బాదా వత్ సంతోష్ కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 19 వార్డులకు సంబంధించిన రిజర్వేషన్లు ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది షెడ్యూలు కులములు షెడ్యూల్ తెగలు వెనుకబడిన తరగతులు మహిళ జనరల్ స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించడం జరిగిందని రిజర్వేషన్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించినట్లు కలెక్టర్ తెలియజేశారు ఈ టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ను ఎన్నికల విభాగం అధికారులు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. కొల్లాపూర్ మునిసిపల్ కు సంబంధించిన 19 వార్డుల రిజర్వేషన్లు. 1. వార్డు జనరల్ మహిళ 2. వార్డు జనరల్ ఆన్ రిజర్వ్‌డ్ మహిళ. 3 వార్డు ఎస్సీ మహిళ 4. వార్డు జనరల్ 5. వార్డు జనరల్. 6 వార్డు బీసీ మహిళ. 7. వార్డు బీసీ మహిళ 8. వార్డు బీసీ జనరల్. 9 వార్డు బిసి జనరల్. 10 వార్డు ఎస్సీ జనరల్. 11 వార్డు జనరల్ మహిళ. 12 వార్డు బీసీ జనరల్. 13 వార్డు జనరల్ మహిళ. 14 వార్డు జనరల్. 15 వార్డు ఎస్టి జనరల్. 16 వార్డు జనరల్. 17 వార్డు ఎస్సీ జనరల్. 18 వార్డు జనరల్ మహిళ. 19 వార్డు జనరల్ మహిళలకు కేటాయించినట్లు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావ త్ సంతోష్ అదనపు కలెక్టర్ తెలియజేశారు.